neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

మన కోసం మన వార్త

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 21 గురువారం, మే 2026 సంపుటి : 15 సంచిక :362 పేజీలు 12 వెల : 5/-

## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

### యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం

**వాషింగ్టన్,మే20 ప్రజాక్రాంతి:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ క్లళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు.

...మిగతా 2లో...

# జిల్లాలకు కూడా ఐటి విస్తరణ





- హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
- డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ
- ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన

**హైదరాబాద్,మే20 నీలగిరి వార్త,**

ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్, కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ...

## నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు

- కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించినట్లు వెల్లడి
- కన్న కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా అని ప్రశ్న
- కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని కూల్చింది జేపీయే అన్న బండి సంజయ్

**తెలంగాణ మే 20,నీలగిరి వార్త,..**

నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగిం చిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తి స్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు.క్లీన్ ఎనర్జీ పాలసీ 2024' కింద తొలి భారీ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి అయ్యింది. రాయలసీమలో ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు చేసిన 600 మెగావాట్ల సౌర విద్యుత్

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ అరికట్టాలి




### తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంట అజయ్ పటేల్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

ఈరోజు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పెంట అజయ్ పటేల్ మాట్లాడుతూ...విద్యా హక్కు చట్టం-2009 సెక్షన్ 12(1)(జ) ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25% సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలి. ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లను పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా కేటాయించే విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ అమలు ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను రూపొందించి, ఆ పోర్టల్ ద్వారానే అడ్మిషన్లను నిర్వహించాలని కోరారు. ఇప్పటికే పలు రాష్ట్రాలలో ఈ విధానం విజయవంతంగా అమలవుతోందని, తెలంగాణ ప్రభుత్వం కూడా అదే తరహాలో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి, ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా, అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలను వెంటనే సీజ్ చేసి, సంబంధిత యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఒక ప్రాంతంలో అనుమతి తీసుకుని, ఇతర ప్రాంతాల్లో అక్రమ బ్రాంచీలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై కూడా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తక్షణమే తిరిగి ప్రారంభించి, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ల్యాబ్‌లు, లైబ్రరీలు వంటి మౌలిక వసతులను కల్పించాలని కోరారు.బీసీ గురుకులాలు మరియు ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటికి సొంత భవనాలు నిర్మించి, నాణ్యమైనఆహారం, భద్రత, వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హాస్టళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సమయానికి విడుదల చేసి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో విద్యా హక్కు చట్టం అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు.విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ విద్యా వ్యవస్థపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, విద్యను ప్రతి పేద విద్యార్థికి అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకరి పోతరాజు ముదిరాజ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తవటం సత్యం నేత, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కలవల నరసింహులు గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కాల్వ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలింపు కొండలను సైతం పిండి చేస్తున్న వ్యాపారులు

### ఎరుకే అభివృద్ధి పనులకు పేరుతో అక్రమ ఎర్రమట్టి దందా..



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

అభివృద్ధి పనులు అడ్డుపెట్టుకొని మండలంలోని చిట్టిగిద్ద గ్రామ సమీపం నుండి స్థానిక సర్పంచ్ ఎర్రమట్టి అక్రమ దందా సాగిస్తున్నాడు.గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నని గ్రామ ప్రజలను మభ్యపెడుతూ ట్రాక్టర్,టిప్పర్ యజమానులతో కుమ్మక్కై ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు.ఒక్కో ట్రాక్టర్ కు సుమారు రూ.3 వేలు,టిప్పర్ కు రూ.6వేల వరకు ట్రాక్టర్, టిప్పర్ యజమానులతో మాట్లాడి దానిలో కూడ కమిషన్. వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎవరైనా అధికారి సమాచారం తెలుసుకొని విచారణకు రాగ గ్రామంలో రోడ్డు వేస్తున్నామని, పలు అభివృద్ధి పనులకు మట్టిని వాడుకుంటున్నామని సర్పంచ్ చెప్పుకొస్తున్నారు.కనీసం మండల సంబంధిత అధికారులు సమాచారం లేకుండా ఎర్రమట్టి అక్రమ రవాణా చేస్తున్న కూడా ఆ సర్పంచ్ పై ఏ అధికారి చర్యలు తీసుకోవడం లేదంటే ఆయన వెనుక రాజకీయ అండదండాలు ఉన్నాయనే వినికిడి వినిపిస్తుంది.ఆ సర్పంచ్ కి ఎర్రమట్టితో దందాకు సంబంధం ఉందా..? చిట్టిగిద్ద సర్పంచ్ కి ఎర్రమట్టి దందాకు సంబంధం ఉందా..? ఒకవేళ సంబంధం లేకపోతే తరలిస్తున్న చోట ఆ సర్పంచ్ ఎందుకు ఉన్నట్లు..? మట్టి దందాను ఆ సర్పంచ్ ఆపడానికి వస్తే సంబంధిత అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు..?ఎర్రమట్టిలో సర్పంచ్ కి పర్సంటేజ్ వస్తున్నందుకే ఎర్రమట్టి సహకరిస్తున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే తాను చేసే దండా బయటపడుతుందని చెప్పకుండా గుట్టు చప్పుడుగా ఎర్రమట్టి దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.అవును తరలించిన.. అవును ఎర్రమట్టి పట్టా తరలించాను.ఆ భూమి పట్టాదారును అడిగిన అధికారుల పర్మిషన్ మాకెందుకని చిట్టిగిద్ద సర్పంచ్ తెలపడం విమర్శలకు తవిస్తుంది.అధికారులకు కూడా చెప్పిన అని ఆయన చెప్పారు.అంటే

# నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అవసమగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
బుధవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. కోర్టు ట్రయల్‌లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ, ప్రతి కేసులో సాక్షులు మరియు ముద్దాయిలకు సమన్లు తప్పనిసరిగా అందేలా చూసి త్వరగా నేరస్తులకు శిక్ష పడేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిపై గట్టి నిఘా ఉంచాలి అని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసులపై పోలీస్ స్టేషన్ వారీగా సమీక్ష నిర్వహించి, అన్ని కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. పాత పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, కొత్త సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలపై జరిగే నేరాలపై వేగవంతమైన విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.
యువత ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బెట్టింగ్‌ను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తెలియజేయాలని అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బతో యువకుడు మృతి

### అంత్యక్రియలు హాజరైన మాజీ జెడ్పిటిసి భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో పసుల శ్రీనివాస్ (35) వడదెబ్బతో మంగళవారం సాయంత్రం మృతి చెందారు.
గ్రామంలో బుధవారం జరిగిన అంత్యక్రియలకు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు హాజరై కుటుంబాన్ని ఓదార్చారు.
కూలి పని చేసుకునే శ్రీనివాస్ ఎండ దెబ్బ తగలడంతో సాయంత్రం ఇంటికి చేరుకొని ఆకస్మాత్తుగా మృతి చెందాడని మృతుని అన్న మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు రోధిస్తూ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారుసందర్భంగా మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు, స్థానిక గ్రామ సర్పంచి గైని శ్రీనివాస్, ఉప సర్పంచ్ దాని రాజయ్య, భరోసా గ్రామ కమిటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కిషన్ రావు మరియు జర్నలిస్ట్ గైని శ్రీకాంత్ ఉన్నారు. మృతి చెందిన పసుల శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదుకోవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి వారికి ఆర్థిక సాయం అందజేయాలని. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో భూంపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండే పసుల శ్రీనివాస్ హఠాత్తుగా చనిపోవడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి మృతి చెందిన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.





# నిందితుడి అరెస్ట్ నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం పట్టణ సిఐ పి.రమేష్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల నాలుగు ద్విచక్ర వాహనాలు అపహరణకు గురైనట్లు తెలిపారు. పట్టణానికి చెందిన లక్ష్మీ నారాయణ పట్టణంలోని హైదరాబాద్ నాగపూర్ జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి కింద పెడుతున్న ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకొని చోరీ చేస్తున్నట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసుకొని ఎస్సై నరేష్, సిబ్బంది రాకేష్, మహేష్, చైతన్య కొద్ది రోజుల వ్యవధిలో నిందితుడిని పట్టుకోవడం జరిగిందని వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్ నియామకం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**



: మంచిర్యాల మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్ గా చిప్పకుర్తి శశిధర్ నియామకం జరిగిందని బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆశీర్వాదంతో పట్టణ కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్ అవకాశం రావడం జరిగిందని శశిధర్ పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీల తప్పుడు ఆరోపణలను ప్రజల ముందుంచి ఎండగడుతూ, పార్టీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తానని తెలిపారు.

# పక్కా ఓటర్ల జాబితా తయారే లక్ష్యం

### రాజకీయ పార్టీల సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన పక్కా ఓటర్ల జాబితాను రూపొందించడమే జిల్లా యంత్రాంగం మరియు రాజకీయ పార్టీల ముఖ్య లక్ష్యంగా ఉండాలని అదనపు కలెక్టర్ విక్టర్ పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం అత్యంత పారదర్శకంగా, ఖచ్చితమైన విచారణతో బాధ్యతాయుతంగా పనిచేస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రతి రాజకీయ పార్టీ తక్షణమే తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులు మరియు రాజకీయ నాయకులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జూన్ 15 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. జూన్ 15 నుంచి 24 వరకు బూత్ స్థాయి అధికారులకు శిక్షణ, ప్రిపరేషన్, ప్రింటింగ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి సమగ్ర విచారణ చేపడతారని తెలిపారు. జూలై 24న పోలింగ్ కేంద్రాలను ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించడం జరుగుతుందని, జూలై 31న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురిస్తామని వివరించారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కారం చేపడతారని తెలిపారు. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని వెల్లడించారు. బీఎల్‌ఓల పాత్ర అత్యంత కీలకం కొత్త ఓటర్ల నమోదు, జాబితా ప్రక్షాళనలో బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. బీఎల్‌ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి క్షుణ్ణంగా విచారణ చేసిన అనంతరం మాత్రమే కొత్త ఓటరు నమోదు ప్రక్రియ చేపడతారని తెలిపారు. స్థానికంగా మరణించిన వారి పేర్ల తొలగింపు, వలస వెళ్లిన వారిని గుర్తించడం, అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడం వంటి బాధ్యతలు బీఎల్‌ఓలపై ఉంటాయని స్పష్టం చేశారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కూడా స్పష్టతనిస్తూ, ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 2 కిలోమీటర్లకు మించి ప్రయాణించాల్సిన అవసరం లేకుండా సమీప ప్రాంతాల్లోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 01-10-2026 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఫామ్-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తప్పుల సవరణల కోసం ఫామ్-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దృఢమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆన్?లైన్?లో మందుల విక్రయాలకు నిరసనగా మెడికల్ షాపుల బందు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజలు ఆన్?లైన్?లో మందుల విక్రయాలతో ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని కామారెడ్డి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని అన్ని మెడికల్ షాప్?లు మూసివేసి యజమానులు నిరసన తెలిపారు. అనంతరం బుధవారం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భవనంలో మీడియాతో మాట్లాడారు. మందుల దుకాణాలు మూసివేయాలని తమకు ఇష్టం లేదు, కానీ అలాంటి పరిస్థితి వచ్చిందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ విధానం వల్ల మందుల పంపిణీ విచ్చలవిడిగా సాగుతోందన్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే ఇంటింటికీ మందులు చేరుతున్నాయని, వినియోగదారులు ఇష్టం వచ్చినట్లు మందులు వాడేస్తున్నారని పేర్కొన్నారు. మందులను కేవలం లైసెన్స్ ఉన్న మందుల దుకాణాల ద్వారానే విక్రయించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయాన్ని అరికట్టాలని నిర్వాహకులు డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో నియంత్రణ లేకుండా మందులు అమ్మడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, తప్పుడు వాడకం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం కామారెడ్డికే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా కెమిస్ట్ అసోసియేషన్లు ఆన్‌లైన్ ఫార్మసీలపై నియంత్రణ కోరుతూ చేస్తున్న ఆందోళనలో భాగమని తెలిపారు. కార్యక్రమంలో రిటైలర్ కామారెడ్డి మెడికల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఆర్? కేశవ్, సెక్రెటరీ టి.వంశీ, కోశాధికారి దామోదర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నరేష్, జాయింట్ సెక్రెటరీ మారుతి, సెక్రెటరీ ఏఆర్ ప్రభాకర్, హోల్?సేల్? అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గజవాడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలోని సొసైటీ బ్యాంక్ సమీపంలో ఆకలితో అలమటించి వృద్ధుడు మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తేది: 20-05-2026అడవి లింగాల గ్రామానికి చెందిన సాయిలు(48) తన భార్య తుమ్మల సుశీలతో కలిసి జీవించుచుండెను. వీరికి చిన్న కుమార్తె స్రవంతి ఉండగా, ఆమె కుమార్తెకు జ్వరము రావడంతో మృతుని భార్య సుశీల తేదీ 05-05-2026 న హైదరాబాద్ వెళ్లినది. అప్పటి నుండి మృతుడు అడవి లింగాల గ్రామములో ఒంటరిగా ఉంటూ పాత సామాన్లు ఏరుకొని జీవనం సాగించుచుండెను. మృతుడు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుచూ, సమయానికి ఆహారం తీసుకోక ఆరోగ్యం మరింత క్షీణించినది. ఈ క్రమంలో ఎల్లారెడ్డి పట్టణంలోని సొసైటీ బ్యాంకు సమీపంలోని రోడ్డు ప్రక్కన మృతదేహంగా పడి ఉండగా, ఈరోజు తేదీ 20-05-2026 ఉదయం 10:00 గంటల సమయంలో గుర్తించడమైనది. మృతుని భార్య తుమ్మల సుశీల దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

నీలగిరివార్త
సంపాదకీయం

# ట్రంప్ అధికారాలకు కత్తెర

ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితే పశ్చిమాసియా యుద్దానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహాఇర శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధ్యానం ఇస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమీనియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానిఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ రిగ్÷నైరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వణ్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

# ఘనంగా డాక్టర్ బండారు సుజాత శేఖర్ 'మట్టి గీతం' పుస్తకావిష్కరణ





### అణువు నుండి అణ్వాయుధం దాకా సాగిన మట్టి తత్వం: ప్రముఖ కవి అంబల్ల జనార్ధన్

### ఆకట్టుకున్న 'గోవా కడలి కేళి' శతాధిక కవిసమ్మేళనం.. ఆరుగురికి అవార్డుల ప్రదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

గొప్ప సాహిత్యకారిణి,గాయని, రచయిత్రి ,తెలంగాణ బతుకమ్మ పాటల తొలి పరిశోధకురాలు డాక్టర్ బండారు సుజాతశేఖర్ రచించిన దీర్ఘ కవిత మట్టి గీతం,భూమి తల్లి ప్రశస్తిని,మట్టి తత్వాన్ని, మనిషి మనవడను పలు కోణాల్లో స్పష్టం చేసిందని, అణువు నుండి అణ్వాయుధం వరకు సృషించిన మీరు గొప్పగా ఉందని అందరినీ చదివించేలా ఉందని ప్రముఖ కవి ముంబై అంబల్ల జనార్ధన్ అన్నారు. సమావేశం మందిరంలో డాక్టర్ బండారు సుజాత శేఖర్ రచించిన మట్టిగీతం పుస్తకావిష్కరణ సభ జరిపి అవార్డు గ్రహీత దామోదర మౌజ్ల ఆసక్తులతో ఆవిష్కరించండి పాల్గొన్నారు. ఈ ఆవిష్కరణ వేదికకు ప్రత్యేక అతిధులుగా ముచ్చర్ల మందిర్ సైంటిస్ట్ తులాల సవరమ్మ పాల్గొన్నారు ఎఫ్ఆర్ మహారాష్ట్ర మేక మీడియా ముంబై భారతం సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ సభకు సభాధ్యక్షులుగా గంజి జగన్ బాబు కార్యక్రమం నిర్వాహకులుగా కంటే అశోక్ మరియు గౌరవాధ్యక్షుడుగా దాచేపల్లి బుచ్చయ్య హాజరైనారు. జీవన తాత్విక తో, మనిషి జీవితాన్ని మట్టీ తో బంధాన్ని తెలియజేస్తూ, కుల మత అతీత విశ్వ మానవ శాంతి సందేశం తో సాగిందని, తన మట్టీ గీతం ప్రచురణ కు, ఆవిష్కరణకు సహకారం అందించిన అందరికీ కవయిత్రి సుజాత శేఖర్ వందనాలు తెలియజేశారు. శతాధిక కడలి కవిసమ్మేళనం,గోవా కడలి కేళి పేరుతో నిర్వహించగా, అద్భుతస్పందన కనిపించింది. ఏడు రాష్ట్రాలవారు,గోవా తెలుగు వారు అత్యధికంగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆరుగురికి గోవాకడలి సేవా రత్న మరియు గోవా కడలి కవి రత్న అవార్డు ఇచ్చి సత్కరించారు.

# శభాష్ .సూర్యాపేట జిల్లా బాస్..!!

### నిస్సహాయ స్థితిలో ఉన్న అన్నదాతలకు నేనున్నా అంటూ అభయ హస్తం అందిస్తున్న సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

### మండే ఎండలను సైతం లెక్కచేయక జిల్లా మొత్తం తాను తిరుగుతూ... అధికారులను తిప్పుతూ...!!!

**నీలగిరి వార్త, సూర్యాపేట**







సూర్యాపేట జిల్లాలో ధాన్యం సేకరణ ముమ్మరంగా కొనసాగుతూ మే 20 తేదీ నాటికి 97% లక్ష్యాన్ని పూర్తి చేసుకోవడం గమనించదగ్గ విషయం. కేవలం ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యం ఏ రోజుకు ఆ రోజు లారీలలో ఎక్కించడం, లారీలలోకి ఎక్కించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లులకు తరలించిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి అయ్యేలాగా చూడడం, రైతుల ఖాతాల్లో వెంటనే నగదు జమ కావడం ఇలాంటి పనులన్నీ సూర్యాపేట జిల్లాలో చకా చకా జరిగిపోతున్నాయి. మే 19వ తేదీ నాటికి మొత్తం 2,78,3 67.920 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగి రైతులకు 665. 02 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, మిల్లులకు 2,62,229.720 మెట్రిక్ టన్నుల దాన్యం తరలించడం జరిగింది. అంటే 94% పైగా లక్ష్యం మంగళవారం నాటికి పూర్తయింది. రైతుల ఖాతాల్లో 626.47 కోట్ల రూపాయలు జమ చేశారు. గురువారం నాటికి 98% లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు తీవ్రతరం చేశారు. మే 19 నాటికి 456.36 కోట్ల రూపాయల విలువైన మరో1,91, 026.160 మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసి 1,87,861.400 మెట్రిక్ టన్నులు (98 శాతం) మిల్లులకు తరలించడం, 448.80 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. అంతేకాకుండా 429.01 కోట్ల రూపాయలను కేటాయించి (100 శాతం) అంతే మొత్తంలో 100% నిధులు అంటే 429. 01 కోట్ల రూపాయలను విడుదల చేయడం కూడా చకా చకా జరిగిపోయాయి. ధాన్య సేకరించిన సంఘాలకు నిధులను పంపిణీ చేయడం, వారు కూడా రైతులకు 98 శాతం నిధులను అంటే 422.15 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించారు. రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లా ధాన్యం సేకరణలో దూసుకుపోవడానికి కారణం ఒకే ఒక్కరు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్. ఒకే ఒక్కడుగా మండే ఎండలను సైతం లెక్కచేయకుండా జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నందుకు ఫలితం సంపూర్ణం కానుంది. ఒకే ఒక్కడుగా తెరమీద కనిపిస్తున్నప్పటికీ తెర వెనక తన యంత్రాంగాన్ని మొత్తం ముందుండి నడిపిస్తూ, తాను వారికి మార్గదర్శకంగా, ఆదర్శప్రాయంగా, స్ఫూర్తిని నింపుతూ, చైతన్య పరుస్తూ, అందరితో కలిసి నడుస్తూ లక్ష్యం సాధన దిశగా అన్ని శాఖల అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. ఇందుకుగాను సూర్యాపేట జిల్లా పోలీస్ సహకారాన్ని కూడా తీసుకొని రెవెన్యూ అధికారులను, జిల్లా ఇతర శాఖల అధికారులను, సిబ్బందికి ఎప్పటికప్పుడు పనులు పురమాయిస్తూ, పర్యవేక్షిస్తూ, పరిశ్రమిస్తూ సమీక్షిస్తూ, సంఘటిత పరుస్తూ . ఈ వారంలో 100% లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లాను ధాన్యం సేకరణలో ప్రథమ స్థానంలో ఉంచడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అనునిత్యం పకడ్బందీ చర్యలతో లక్ష్యసాధన వైపుగా దూసుకుపోతున్నారు. ఇందుకు గాను ధాన్యం రవాణాకు అవసరమయ్యే లారీల కోసం లారీల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడటం, ధాన్యాన్ని లారీలకు ఎక్కించడానికి అన్ని రకాలుగా గ్రాస్ రూట్ లెవెల్ లో ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉన్నా కూడా వెంటనే సరి చేసుకోవడం, సవరించడం, ఎగుమతులు దిగుమతులకు ఆటంకాలు లేకుండా కొనసాగడానికి నిరంతరం పర్యవేక్షణ చేయడం అనునిత్యం కలెక్టర్ శ్రమించే తత్వంతో ముందుకు పోతున్నారు.

ధాన్యం సేకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనల లక్ష్యానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కూడా సూర్యాపేట జిల్లాలో ధాన్యం సేకరణలో ఎలాంటి అవినీతి, అలసత్వం నిర్లక్ష్యం ప్రదర్శించి గీత దాటితే వేటు వేస్తున్నారు. క్రమశిక్షణ ఉల్లంఘించి నిబంధనలకు పాతర బెట్టి ధాన్యం సేకరణ విషయంలో అలసత్వం ప్రదర్శించిన వారిపై ఇటీవల సస్పెన్షన్ వేటు వేయడమే కాకుండా మరికొందరిపై పోలీస్ కేసులు కూడా బుక్ చేయించడం గమనార్హం. ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఇబ్బందులు కలిగించే ఏ చిన్న విషయమైనా వదిలిపెట్టకుండా ఉద్యోగుల పట్ల కొరడా జులిపిస్తున్నారు. అదే రేంజ్ లో అలసత్వం ప్రదర్శించే మిల్లర్లపై కూడా చర్యలకు వెనుకాడడం లేదు. ఒకవైపు ఉద్యోగస్తులను, ఐకెపి సెంటర్ల వారిని, మిల్లర్లను ఇలా అందరితో సానుకూలంగా స్పందిస్తూ నే ధాన్యం సేకరణ విషయంలో పొరపాట్లు, తప్పులు జరిగితే మాత్రం ఉపేక్షించడం లేదు.

ఎంతోమంది అధికారులు వస్తుంటారు, పోతుంటారు కానీ రైతుల కళ్ళలో ఆనందం విరజిమ్మడమే లక్ష్యంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శ్రమించడం అతిశయోక్తి కాబోదు. రైతన్నల కష్టాలను తొలగించాలనే ఉద్దేశంతో కాలికి బలపం కట్టుకొని జిల్లా మొత్తం సుడిగాలి పర్యటనలు చేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు పలు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ తీసుకుంటున్న చర్యల వలన ధాన్యం సేకరణ లక్ష్యం దాదాపు పూర్తి కావడం పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'శభాష్.. జిల్లా బాస్.. అంటూ జిల్లా కలెక్టర్ పై రైతులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# రత్నాపూర్ లో హౌసింగ్ డీఈ పర్యటన గృహాల తనిఖీ

**కమాన్ పూర్నీలగిరి వార్త,మే 20.**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో బుధవారం రామగుండం, మంథని ఏరియా హౌసింగ్ డి.ఈ గులాం దస్తగిర్ పర్యటించారు. గ్రామములో నిర్మితమవుతున్న పలు గృహాలను పరిశీలించారు ఇందిరమ్మ గృహాల నిర్మాణం తెలంగాణ అవతరణ దినోత్సవం మైన జూన్ రెండవ తేదీలోగా పూర్తి చేయాలని కోరారు. మొదటి విడత రూ.లక్ష, రెండో విడత రూ.లక్ష, మూడో విడత రూ. 1.40 లక్షలు, నాలుగో విడత రూ.లక్ష, ఈజీఎస్ కింద రూ.60 వేలు పేమెంట్ పడుతుందని ఆయన తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి మొత్తం 5 లక్షలు ప్రభుత్వము ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వము కొన్ని మార్పులు చేసి బిల్లు పేమెంట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఇంటి చుట్టూ ప్లాస్టింగ్ చేయడము, రెండు దర్వాజాలు పెట్టడం, చుట్టూ తెల్ల కలర్ వేయడము పూర్తి చేస్తే రూ. ఒకటి రూ1.40 లక్షల పేమెంట్, ఆఖరి బిల్లుగా చేయడం జరుగుతుందని తెలిపారు. రత్నాపూర్ లో 328 గృహాలకు మంజూరు ఇవ్వగా, 231 మంది లబ్ధిదారులు నిర్మించకపోవడం వలన గృహాల ప్రొసీడింగులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రద్దు చేశారని ఆయన తెలిపారు. 97 గృహాలు నిర్మాణము జరుగుతుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారు నికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈయన వెంట స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, హౌసింగ్ ఏఈ ఎన్.రేఖ, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో చేయాలి

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త, మే 20 :**

జగిత్యాల పట్టణంలోని 42 వ వార్డులో 48 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు. నాణ్యతతో పనులు చేయాలని, త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ..జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, 62 కోట్లతో జగిత్యాలలో అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని, పార్కు వీధి దుకాణ దారులు చెత్తను ఇష్టారీతిన పడేయవద్దని, మున్సిపల్ వాహనాలకు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. వర్షపు నీరు నూతన బిటి రోడ్డు పక్కన నుండి పోయే విదంగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు. జగిత్యాల పట్టణంలో ట్రేడ్ అనుమతులు ఇచ్చి రెవెన్యూ పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పట్టణంలో నాణ్యతతో పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, డిఇఓ ఆనంద్, ఏఈ అనిల్, కౌన్సిలర్లు నాగరాజు, బొలుసాని శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు సమీండ్ల శ్రీనివాస్, దాసరి ప్రవీణ్, పోతునుక మహేష్, రాజు, కప్పల శ్రీకాంత్, ఈశ్వర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన మెడికల్ షాపుల బంద్

దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో మెడికల్ షాపుల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. 'ది ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్' ( ఏ ఐ ఓ సి డి )జాతీయ సంస్థ పిలుపులో భాగంగా... 'ది తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్' మరియు స్థానిక 'దేవరకొండ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్' సంయుక్త ఆధ్వర్యంలో ఈ బంద్‌ను నిర్వహించారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి ఈ నిరసనలో పాల్గొన్నారు. ఏ ఐ ఓ సి డి ప్రధాన డిమాండ్లు:ఆన్‌లైన్ ఫార్మసీల నిషేధం: నియంత్రణ లేని ఆన్‌లైన్ మందుల విక్రయాలను పూర్తిగా నిషేధించాలి. చట్టాల ఉపసంహరణ: జి.ఎస్.ఆర్ 220 (ఈ), జి.ఎస్.ఆర్ 817 ( ఈ)లను తక్షణమే ఉపసంహరించుకోవాలి. డిస్కౌంట్ల నియంత్రణ: ఆన్‌లైన్/కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లపై నిషేధం విధించాలి. నకిలీ మందులపై చర్యలు: నకిలీ మరియు నాసిరకం మందుల చలామణీపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఏఐ ప్రిస్క్రిప్షన్ల నియంత్రణ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్లను అరికట్టాలి.అత్యవసర సేవల కోసం ప్రత్యేక ఏర్పాట్లు:బంద్ సందర్భంగా అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అసోసియేషన్ ప్రతినిధులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులలో మందులు సరఫరా చేసేందుకు వీలుగా 'గార్లపాటి జగతయ్య మెడికల్ హాల్'ను నిరంతరాయంగా అందుబాటులో ఉంచినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ప్రజలు కూడా తమ నిరసనకు పూర్తి స్థాయిలో సహకరించారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గార్లపాటి



జగతయ్య, అధ్యక్షులు గుంటోజు చంద్రశేఖర్, కార్యదర్శి బాలగణేష్, కోశాధికారి పొట్టబత్తుల శేఖర్, కార్యవర్గ సభ్యులు మరియు స్థానిక కెమిస్ట్ సోదరులు రియాజ్, శ్రవణ్, రియాండ్, నాగరాజు, మారం మల్లయ్య, కృష్ణ (అపోలో), ప్రశాంత్ (మెడిప్లస్), బాబా తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సభ్యుడు రాములు నాయక్ ను కలిసిన కౌన్సిలర్

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి అన్ని విధాలా అండగా నిలవాలని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ (కేకే కమిటీ)ని దేవరకొండ పట్టణంలోని 5 వ, వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీ కన్య సేవ్య నాయక్ బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ తో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో అనేకమంది నిరుపేదలు ఉన్నారని వారికి ప్రభుత్వ ఫలాలు అందేలా కమిటీ చొరవా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతిని ఉద్యమకారులు పాల్గొన్నారు.



## ఆర్డీవో కార్యాలయంలో = పై సమీక్ష

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ (ాా×=) పై అవగాహన బుధవారం దేవరకొండ ఆర్టిఓ పి. పద్మప్రియ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అఖిలపక్ష రాజకీయ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్ నమోదు సవరణ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సర్ మ్యాపింగ్ నిబంధనలను పలు పార్టీల నాయకులకు తెలిపారు. సర్ యొక్క అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ కలకోవ గ్రామశాఖ ఆధ్వర్యంలోఘనంగాదక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య”41వ వర్ధంతి వేడుకలు

**పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**

**కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తన జీవితాన్ని పేదల కోసం అంకితంచేశారు”గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 20

మునగాల:దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య,జీవితం నేటి తరానికి ఆదర్శం అని సీపీఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.
మంగళవారం రాత్రి మండల పరిధిలోని కలకోవ గ్రామంలో అమరవీరుల సంస్మరణ భవనంలో పార్టీనాయకులు అనంతు గుర్వయ్య, అధ్యక్షుతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు హాజరై మాట్లాడారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన పుచ్చలపల్లి సుందరయ్య పేదప్రజలు, వ్యవసాయ కూలీలు, కార్మికుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఎంపీగా ఉండి సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లి రాజకీయాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప మహనీయుడని కొనియాడారు.భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య అగ్ర భాగాన ఉండి సాయుధ పోరాటాన్ని నడిపారన్ని అన్నారు. వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య ప్రజల కోసం తనకు వారసత్వంగా వచ్చిన వందలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి ఇచ్చి, జీవితాంతం నిరాడంబర జీవితాన్ని గడిపారని కొనియాడారు. 1934 వ సంవత్సరంలో తన సొంత గ్రామం నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకా అలగానిపాడు లో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి,వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాన్ని నడిపిన మహా యోధుడు సుందరయ్య అని కొనియాడారు. పార్లమెంటుకు, శాసనసభకు సైకిల్‌పై వెళ్లేవారన్నారు. సమాజమే తన పిల్లలు అనుకుని తాను




కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని అందరికీ ఆదర్శంగానిలిచారన్నారు. నేడు ఎంతోమంది రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేస్తున్నారని, విలువలను మరిచి అక్రమ సంపాదనకు, పదవి వ్యామోహంతో డబ్బు కోసం పార్టీలు మార్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. నేటి యువత సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి,సైదా, సర్పంచ్ మండవ వెంకటాద్రి, సుంకర పిచ్చయ్య,శాఖకార్యదర్శులు కాసాని ముత్తయ్య, పడిసిరి నరసింహారావు, శీను, ప్రజానాట్యమండలి కళాకారుచే అమరవీరుల స్మృతి గీతాలు ఆలపించారు.

## మునగాల పోలీస్ స్టేషన్లో ఎస్సై లేక మండల ప్రజలకు ఇబ్బందులు

### ఎస్సై బి ప్రవీణ్ కుమార్ బదిలీతో పెండింగ్ లో పోలీస్ సేవలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 20

మునగాల: మునగాల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఇటీవల మఠంపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడంతో ప్రస్తుతం మునగాల పోలీస్ స్టేషన్ లో ఎస్సై లేకపోవడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది స్టేషన్లో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారులు లేకపోవడంతో పలు పోలీస్ సేవలు ఆలస్యం అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతిరోజు వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్, కు వచ్చే ప్రజలు ఫిర్యాదుల నమోదు, ధ్రువపత్రాల జారి, కేసుల విచారణ వంటి అంశాలలో ఆలస్యం అవుతుందని, తెలుస్తుంది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందనిఅంటున్నారు, స్టేషన్లో ఎస్సై పోస్ట్ ఖాళీగా ఉండటంతో ఇతర సిబ్బందిపై అదనపు భారం పడుతున్నట్లు సమాచారం శాంతి భద్రత పరిరక్షణ, రాత్రి పహారా వివాదాల పరిష్కారం, లాంటి అంశాలలో కూడా ఇబ్బందులు తలెత్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు,ఈనేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మునగాల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సై ను నియమించాలని, ప్రజలు కోరుతున్నారు, ప్రజలకు పోలీస్ సేవలు అంతరాయం కలగకుండా, పోలీస్ సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




## కిషోర బాలికలకు ప్రత్యేక శిబిరం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్,(దిలీప్)..

జమ్మికుంట, నీలగిరివార్త: మే 20..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కిశోర బాలికల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంను జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, (దిలీప్), కిషోరా బాలికలకు మెప్మా, వావిలాల ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యురాలు మొలుగు చందన, కిషోరా బాలికలకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ శ్రవణ్ కుమార్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 15-18 సంవత్సరాలు ఉన్న కిషోరా బాలికలకు హిమోగ్లోబిన్, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. బాలికలు విధిగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలన్నారు. బాలికలకు ఎటువంటి సందేహాలు ఉన్న నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ అరుణ, కొండపాక సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏ ఎన్ ఎం, రాధ, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, అర్పిలు, ఆశ వర్కర్లతో పాటు కిషోరా బాలికలు పలువురు పాల్గొన్నారు...

# శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి.

కమాన్ పూర్ నీలగిరివార్త: మే 20.

కుట్టు మిషన్ శిక్షణను పూర్తిస్థాయిలో మహిళలు సద్వినియోగం చేసుకోవాలి అని నాగారం గ్రామ సర్పంచ్ పోనగంటి కుమార్ అన్నారు.కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ట్రైనర్ గోస్కుల సరోజ సర్పంచ్ పొనగంటి కుమార్ ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్ లను శిక్షణ పొందిన మహిళలు ఘనంగా సన్మానించారు. గత 25 రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరంలో మహిళలకు కుట్టు మిషన్ పనుల్లో ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఇంత మంచి అవకాశం ఇచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అలీఫ్ సంస్థ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతో అభినందనీయం అని పోలగంటి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కి సర్పంచ్, మరియు మహిళలు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల సమస్యలను గుర్తించి,గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

## ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### హై మాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ముష్టిపల్లి,జిల్లేడు,లక్ష్మీదేవి పల్లి గ్రామాలలో హైమాస్ట్ ఏర్పాటు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

జిల్లేడ్ చౌదరి మండలంలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలిపారు.జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి, జిల్లేడు,లక్ష్మీదేవిపల్లి గ్రామాలలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్సి నవీన్ రెడ్డి నిన్న రాత్రి మంగళవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ చీకట్లను తొలగించి గ్రామాలకు వెలుగులు అందించడానికి ఎప్పుడు ముందుంటానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ప్రజాసేవే పరమావధిగా గ్రామాల్లో వెలుగులు నింపుతున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఆయ గ్రామ ప్రజలు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కన్న జంగయ్య,మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,మల్కంపహడ్ సర్పంచి రవీందర్ నాయక్,గుంజల్ పహాడ్ సర్పంచ్ వెంకటయ్య,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,పెద్ద ఎలకిచర్ల సర్పంచ్ సోనీ శేఖర్,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోనేరి నర్సింగ్ రావు,పెద్దఎల్కిచర్ల ఉపసర్పంచ్ గుడిసె బాలరాజ్,తుమల పల్లి ఉపసర్పంచ్ పిట్ట చంద్రశేఖర్,ఎల్కగూడ గ్రామ ఉప సర్పంచ్ అనంతమ్మ చింతకుంట తండా మాజీ సర్పంచ్ హరినాయక్,జాకారం మాజీ సర్పంచ్ శ్రీశైలం, రవిరాల గ్రామ మాజీ సర్పంచ్ శివకుమార్,దీ=ా నాయకులు రమేష్ నాయక్,జాకారం వెంకన్న,శేరి శ్రీనివాస్ రెడ్డి,ఎదిర నర్సిములు,దశరథం,ప్రవీణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు మాన్య నాయక్,ఏదిరా గ్రామ కమిటీ అధ్యక్షులు జోగు రాములు,జిల్లెడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు చించేటి ప్రకాష్, లక్ష్మి దేవి పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్ రాం రెడ్డి,మీదిగడ్డ నవీన్ పటేల్,రఘు పటేల్,హరీష్, రాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గొర్ల చెన్నయ్య,ఎంగాన్న గారి ప్రవీణ్,బాలరాజ్,ఆంజనేయులు, మహేష్, గాలిగూడ శేఖర్, సత్యం ముదిరాజ్,దాసునాయక్,మానుల నరేష్,మన్యాల మొగిలి మహేష్ కుమార్,మాల రాజు, బాలరాజ్, నరేష్, మద్ధురి బాలరాజ్, రమేష్, వీరన్నపేట్ గడ్డ సలీం, లింగని నర్సింలు,యాదయ్య, ప్రవీణ్, పటేల్, రమేష్ యాదవ్, శ్రీరాములు యాదవ్, అమీర్,మది సత్యయ్య, మాల రవీందర్, మాల యాదయ్య, చాకలి రాజన్న, పుల్లగారి రఘు, శేఖర్,గొల్ల వెంకట్రాములు, పల్లె ప్రభాకర్, తనేం రమేష్,గొర్ల మల్లేష్,జి. చెన్నయ్య, రాంచేంద్రీ, పాత్లావత్ సురేష్, దాశ్య నాయక్, రామదాసు, రవీందర్, కన్న మహేష్, పెద్ద అంజయ్య,మీదిగడ్డ శ్రీశైలం, మీదిగడ్డ రాఘవేందర్, ,నాగరాజు,శివ,బాలు, పోల బాలరాజ్, శంకురి గారి రాజు, రామగారి గోపాల్, చెన్నయ్య, శ్రీ. వెంకటేష్,రాములు ఆంజనేయులు,బాలయ్య, . శ్రీను, అశోక్, రమేష్,చెందు, మంగలి ఆంజనేయులు, శేఖర్, కృష్ణ, సందీప్,ఆయా గ్రామాల మహిళలు, పెద్దలు పాల్గొన్నారు..









# శ్రీ కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ అద్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా శిభిరం ప్రారంభం..

## పాల్గొన్న బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ట్రస్ట్, కె.పి.హెచ్.బి కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ వ్యవస్థాపకులు కుమారస్వామి ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగడానికి ఇటువంటి ఉచిత శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "సమర్థ" పథకం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తూ ఉపాధి అవకాశాలు పెంపొందిస్తున్నదని పేర్కొన్నారు. కుట్టు శిక్షణ ద్వారా మహిళలు తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగవచ్చని అన్నారు. అనంతరం శిబిరంలో శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన వివిధ రకాల దుస్తులను శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పరిశీలించి వారి ప్రతిభ, నైపుణ్యాన్ని అభినందించారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు.అలాగే సమాజ సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు, మహిళలు మరియు డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు రఘురాం, వినోద్ గౌడ్, సూరిబాబు, ప్రేమ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న మిత్రుడికి ఆర్థిక సహాయం

## వైద్య ఖర్చులకు రూ.51వేలు అందజేత

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

ఎల్లకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థుల్లో రాజశేఖర్ అనే వ్యక్తికి ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది.ఆ సమాచారం అందిన వెంటనే తోటి క్లాస్ మేట్స్ అంతకలిసి 51000 వేల రూపాయల రాజశేఖర్ అందజేశారు.ఆ నిధులను వైద్య ఖర్చులకు వినియోగించుకోవాలని,తాము అండగా ఉంటామని ఆయనకు తోటి మిత్రులు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో నవీన్,రాజేందర్,రవీందర్, రాఘవేంద్రర్, నర్సిములు,రాఘవేంద్రర్, రామకృష్ణ,గిరిబాబు, రాఘవేంద్రర్ రెడ్డి,విఠల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# షాద్‌నగర్‌లో 'ఆర్కే ధమాకా సేల్స్' ఘన ప్రారంభం!

## పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్

### వ్యాపార రంగంలో రాణించాలని ప్రముఖుల ఆకాంక్ష

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్‌నగర్, మే 20:**

షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఆర్కే ధమాకా సేల్స్' వస్త్ర దుకాణం బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ఓపెనింగ్ కార్యక్రమానికి ప్రముఖులు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.?వ్యాపార వృద్ధి చెందాలి: ప్రముఖుల ఆకాంక్ష?ఈ ప్రారంభోత్సవ వేడుకలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు అందుబాటు ధరల్లో, నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ 'ఆర్కే ధమాకా సేల్స్' దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో సొంత ముద్ర వేసుకోవాలని యాజమాన్యాన్ని అభినందించారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు:?ఎల్కుర్తి నారాయణ ( ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు)నీ ల రవీందర్ (ప్రముఖ సామాజిక కార్యకర్త)?అనుమారీ మురళీధర్ ( ఫరూక్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు) గజవాడ యశ్వంత్ రాజ్ గుప్తా (కోశాధికారి)వేముల బాబుఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ.. షాద్‌నగర్ మెయిన్ రోడ్డులో సరికొత్త హంగులతో వెలిసిన ఈ బట్టల షాపు స్థానిక ప్రజల ఆదరణ చూరగొనాలని, భవిష్యత్తులో మరిన్ని శాఖలతో విస్తరించాలని కోరారు. ఈ ఓపెనింగ్ వేడుకకు స్థానిక వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొనుగోళ్లు ప్రారంభించారు.



# కొండాపూర్ డివిజన్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ విస్తరణ

## -- నూతన అధ్యక్షునిగా మహమ్మద్ జాంగిర్ నియామకం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి:నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్‌లో బుధవారం రోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ నూతన అధ్యక్షునిగా మహమ్మద్ జాంగిర్‌ను నియమిస్తూ ఆర్డర్ కాపీ అందజేశారు.కార్యక్రమంలో ఆఫీస్‌పేట్ ప్రాంతానికి చెందిన ముస్లిం మైనారిటీలు పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. వారికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగాని నర్సింగ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీల భారీగా పార్టీలో చేరిక పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తీన్మార్ మల్లన్న ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి స్కూల్లో పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులపై జరుగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జావేద్ భాయ్, ఫిరోజ్ భాయ్, ఫయాజ్ భాయ్, అమర్, సమీర్, షరీఫ్, మౌసీన్, ఖదీర్, జుబేర్, అభిషేక్, నరసింహ తదితరులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల రక్షణ, భద్రత కోసమే ఆకస్మిక తనిఖీలు

## - తాండూర్ డిఎస్‌పి ఎన్. యాదయ్య

**తాండూరు, మే 20 నీలగిరి వార్త :**





ప్రజల రక్షణ, భద్రత కోసమే ఆకస్మిక తనిఖీలు తాండూర్ డిఎస్‌పి ఎన్. యాదయ్య అన్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు తాండూర్ డిఎస్‌పి ఎన్. యాదయ్య ఆధ్వర్యంలో యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం ఈ తెల్లవారుజామున ముమ్మరంగా "కమ్యూనిటీ కాంటాక్ట్ " కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పోలీసులు, అక్కడ నివసిస్తున్న ప్రజలందరి ఆధార్ కార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే కాలనీలో గంజాయి విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలు, బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను, 6 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఈ కాలనీ లో ఉంటున్నా ఇద్దరు రౌడీ షీటర్స్ లను ,ఇద్దరు సస్పెక్ట్స్ లను తనిఖీ చెయ్యడం జరిగింది . అనుమానస్పదంగా కనిపించిన వారిని మొబైల్ చెక్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ తీసుకోని తనిఖీ చెయ్యడం జరిగింది. తనిఖీల అనంతరం డిఎస్‌పి ఎన్. యాదయ్య కాలనీ వాసులతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ప్రజల రక్షణ, భద్రత కోసమే ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. "పోలీసులు, ప్రజల మధ్య సత్సంబంధాలు పెంపొందించడం ద్వారానే సమాజంలో నేరాలను పూర్తిగా అరికట్టగలుగుతాం అన్నారు. ప్రతి కాలనీ వాసి తమ పరిసరాల్లో జరుగుతున్న అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు సైబర్ నేరాల పట్ల, మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా, గంజాయి అమ్మకాలు లేదా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్‌పి గారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ తనిఖీల్లో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేష్, కరణ్‌కోట్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ధరూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములుతో పాటు ఎనిమిది మంది ఎస్ఐలు, 54 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

# అక్నాపూర్ గ్రామ అభివృద్ధికి లక్ష్యంగా ముందుకు వెళ్తాం !





## రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం.

### గ్రామ సర్పంచ్ అరుణ బందేయ్య గౌడ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్ఈజీఎస్ ) నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్ బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని ప్రేమ్ నగర్ కాలనిలో ప్రధాన వీధుల్లో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యలను పరిష్కరించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడనున్నాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యతగా చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లు బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సక్రమంగా వినియోగిస్తూ గ్రామ ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. చేపట్టిన సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కౌకుంట్ల బంధయ్య గౌడ్,ఉపసర్పంచ్ బేగరి సంజీవ్ రావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ,వార్డు సభ్యులు, దయ్యాలా యాదమ్మ, తలారి లక్ష్మీ, బేగరి సంతోష,బేగరి రామచంద్రయ్య,మోహిన్,హనుమంత్, శేఖర్,స్థానిక నాయకులు,బలరాం,నర్సిములు, వెంకట్ రెడ్డి,రాజేందర్, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ 43 వ జన్మదిన వేడుకలు.

**మంత్రాలయం, మే 20 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి సర్కిల్లో జూనియర్ ఎన్టీఆర్ 43 వ జన్మదిన సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎన్టీఆర్ బాషా,రాము వాల్మీకి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్వామి సర్కిల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తమ అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని నింఢు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆనందంతో మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం జూనియర్ ఎన్టీఆర్ కు ఫాన్స్ ఆనంద కోలహాల నడుమ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మేకల నరసింహ, నేక్కి వెంకటేష్, వీరభద్ర, వీరేంద్ర, చిట్టి, కాశి, మహాదేవ, దస్తగిరి, నల్లన్న, లక్ష్మన్న, ఉరుకుంద, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.






# శాంతిఖని ఉద్యోగుల శ్రమ అమోఘమైనది - జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా వ్యాప్తంగా గనులు, సి.ఎస్.పి.లు, కార్యాలయాల్లో నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలు మూడో రోజు శాంతిఖని గనిలో జరిగాయి. ఉత్పత్తి లక్ష్యాల సాధనే ధ్యేయంగా ఉద్యోగులు పునరంకితం కావాలి అంటు నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో సంస్థ అభివృద్ధిలో శాంతిఖని గని కీలక పాత్ర అని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మందమర్రి ఏరియాలోనే కాకుండా సింగరేణిలో శాంతిఖని గనికి ఎంతో ఘనమైన చరిత్ర మరియు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా నమ్మకమైన ఉత్పత్తిని అందిస్తూ, ఎంతోమంది నైపుణ్యంగల ఉద్యోగులకు, అధికారులకు శాంతిఖని పుట్టినిల్లుగా నిలిచిందని కొనియాడారు. భద్రత ప్రమాణాలను పాటిస్తు, సంక్లిష్టమైన భౌగోళిక పరిస్థితులను అధిగమించి బొగ్గును వెలికితీయడంలో శాంతిఖని ఉద్యోగుల శ్రమ అమోఘమైనదని, రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించి ఏరియా ప్రగతిలో శాంతిఖని అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ విస్తృత స్థాయి సమావేశాలలో కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి మరియు ఉత్పాదకత లక్ష్యాల సాధన పై సుదీర్ఘంగా చర్చించారు. భూగర్భ గనులలో అత్యాధునిక యంత్రాల సరైన వినియోగం, ఉత్పాదకత పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక (ఫైనాన్స్) సంబంధిత విషయాలను అధికారులు ఉద్యోగులకు వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి నిర్దేశిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో చర్చించారు. గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులందరూ పూర్తి నిబద్ధతతో, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సకాలంలో నిర్వర్తించడం మరియు పనితనాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ తమ భూగర్భ గనుల నుండి వెలికితీసే బొగ్గు నాణ్యతను మరింత మెరుగుపరచడానికి సమగ్ర నాణ్యతా నియంత్రణ చర్యలను చేపట్టి వినియోగదారులకు అత్యుత్తమ శ్రేణి బొగ్గును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. బొగ్గును వెలికితీసే క్రమంలో దానితో పాటు రాయి, మట్టి కలవకుండా గనిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శాంతిఖని గని నుండి వెలువడే బొగ్గు నాణ్యతకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, దానిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కార్మికులందరిపై ఉందని రాధాకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జిఎం జి.ఎల్ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జి, ప్రసాద్, పర్సనల్ అధికారి అశోక్, కిరణ్ కుమార్, ప్రదీప్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, ఇంజనీర్ శ్యామ్, సంక్షేమ అధికారి రవి కుమార్, గని ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు, చేయూత పెన్షన్ సర్వేను అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలి

## పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ ఉ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, ఎస్ ఇ ఆర్ పి సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు.

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ గిరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30 వరకు కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు.ప్రస్తుతం రోజుకు 15 లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటుండగా, వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని సూచించారు. ప్రతి రోజు పనుల కోసం ముందురోజే కార్మికుల సమీకరణ చేపట్టాలని, పనులు గ్రామ హాబిటేషన్ పరిధిలోనే ఉండేలా చూడాలని తెలిపారు. ఉదయం 5.30 గంటలకే పనులు ప్రారంభించి, ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాబోయే 40 రోజుల పాటు ఎంపీడీవోలు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించి పనులను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల్లో కూడా ఫామ్‌పాండ్‌ల నిర్మాణ పనులను చేపట్టి రైతులకు ఉపయోగకరంగా మలచాలని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం వేళల్లో జిల్లా కలెక్టర్లు స్వయంగా ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ముఖ్యమంత్రి సుమారు 8 వేల మహిళా గ్రామ సంఘ భవనాలకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో రాబోయే 40 రోజుల్లో ఎక్కువ సంఖ్యలో భవన పనులను బుక్ చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు.


గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరంగా చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాకు సగటున రూ.30 కోట్లకు పైగా మెటీరియల్ కంపోనెంట్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించాలన్నారు. గత ఏడాది నీటి సంరక్షణ పనుల్లో పలువురు కలెక్టర్లు కేంద్ర ప్రభుత్వ అవార్డులు అందుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఈ ఏడాది మరింత ఎక్కువ పనులు జరుగుతున్నప్పటికీ పోర్టల్‌లో సకాలంలో అప్‌లోడ్ చేయకపోవడంతో రాష్ట్రం ప్రస్తుతం 10వ స్థానంలో ఉందన్నారు. చేపట్టిన వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

పనితీరు తక్కువగా ఉన్న మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, నరేగా పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించాలని, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. అర్హులైన వారందరికీ వెంటనే కొత్త జాబ్ కార్డులు జారీ చేయాలని సూచించారు.

**చేయూత పెన్షన్‌ల సర్వే**

రాష్ట్రంలో మొత్తం 41 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, అందులో పోస్టల్ శాఖ ద్వారా 21 లక్షల మందికి నగదు రూపంలో పెన్షన్ పంపిణీ జరుగుతోందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మరో 20 లక్షల మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్ జమ అవుతోందన్నారు.

ఫేస్ రికగ్నిషన్ విధానం అమలుతో మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన లబ్ధిదారుల కారణంగా ఇప్పటికే సుమారు 20 వేల పెన్షన్లు తగ్గినట్లు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులందరికీ లైవ్ అథెంటికేషన్ ప్రక్రియ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా చనిపోయిన లబ్ధిదారులను ఖచ్చితంగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు.




ఈ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. నగదు రూపంలో పెన్షన్ పంపిణీని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు.

**దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి**

తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా సదరం కేంద్రాలు ఏర్పాటు చేసి దివ్యాంగుల అంచనా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఇతర ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో 80 నుంచి 100 శాతం తీవ్ర దివ్యాంగత కలిగిన సుమారు 23 వేల మంది ఉన్నారని, కొత్త పింఛన్ల మంజూరులో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

మహిళా సంఘాల బ్యాంకు లింకేజి రుణాల రికవరీపై ఎస్సీఆర్పి సీఈఓ దివ్య మాట్లాడుతూ ఎన్‌పీఏలను సున్నాకి తీసుకురావడంలో జిల్లాలు ముందుండాలని తెలిపారు. ముఖ్యంగా స్త్రీనిధి రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బ్యాంకు రుణాల మంజూరు, స్త్రీనిధి రుణాల మంజూరు మరియు చెల్లింపులు, ఎన్‌పీఏల నియంత్రణపై ప్రతి నెల జిల్లా కలెక్టర్లు ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుకు సంబంధించి కొత్త జీవో విడుదలైందని, ఈ పథకం అమలు బాధ్యత గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ అయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పథకం అమలుకు ఎంపీడీవోలే నోడల్ అధికారులని పేర్కొన్నారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన పేద కుటుంబాలకు ఈ పథకం కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. ఇతర బీమా పథకాల ప్రయోజనం లేని ప్రతి అర్హ కుటుంబానికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కొత్త పెన్షన్లు మంజూరు చేయాలంటూ మీడియాలో కథనాలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పెండింగ్ దరఖాస్తుల ప్రాధాన్యత క్రమాన్ని ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఎంపీడీవోలు, ఏపీఎంలతో మాట్లాడుతూ రాబోయే 40 రోజులు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య తక్కువగా ఉన్న భిక్కనూరు, బీబీపేట, బిచ్కుంద, సదాశివనగర్ తదితర మండలాల్లో ఎందుకు కూలీల సంఖ్య తగ్గిందో సమీక్షించారు.

రేపటి నుంచి జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా ఉదయం 6.30 గంటలకే ఫీల్డ్‌లో ఉండాలని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈఓ చందర్, డీపీఓ మురళి, డీఆర్‌డీఓ సురేందర్, మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువునా దోచుకుంటున్న కాంగ్రెస్

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

ఆరుగాలం రైతు కష్టించి పండించిన పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని ఇబ్బందుల గురి చేస్తుందని, ప్రధానంగా నాణ్యమైన ఏ గ్రేడ్ పంటలను సైతం బి గ్రేడ్ గా మార్చడం , తాలు, తరుగు పేరిట కోతలు విధించి కాంగ్రెస్ సర్కార్ మిర్రర్లతో కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తు, కాంగ్రెస్ పెద్ద బ్రోకర్ గా మారిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. బుధవారం రోజున కొత్తపల్లి మండలంలో పంట కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక అధికార యంత్రాంగం తీరు పై ధ్వజమెత్తి మాట్లాడారు. నాణ్యమైన ధాన్యాన్ని కూడా కావాలనే 'బి-గ్రేడ్'గా మారుస్తూ, క్వింటాల్‌కు రూ. 20 చొప్పున ధరలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిల్లర్లతో కొమ్మక్కై రైతులను నిలువునా ముంచే కొత్త తరహా దోపిడీకి తెర లేపిందని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని, దీనివల్ల 17% ఉండాల్సిన తేమ శాతం 11%కి పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాల్‌కు అదనంగా 7 కిలోల ధాన్యాన్నినష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్‌సీఐ నిబంధనల కంటే తాలు తక్కువగా ఉన్నప్పటికీ, అధికార పార్టీ అండతో మిల్లర్లు చెలరేగిపోతున్నారని ఆయన ధ్వజమెత్తారు. గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో సంచికి 5-6 కిలోల తరుగు తీసి రైతులకు అన్యాయం చేసిందని, కాంగ్రెస్ కూడా అదే బాటలో ప్రయాణిస్తుందని , అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తున్నందుకు సిగ్గుండాలన్నారు. జిల్లావ్యాప్తంగా పంట కొనుగోలు మందకొడిగా కొనసాగుతున్నాయని , రైతులకు పంటపై ఏలాంటి ఆంక్షలు , కోతలు విధించకుండా పంట కొనుగోళ్ళను



చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రధానంగాఎలాంటి తాలు ,తరుగు కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలనీ, కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యనుఅలాగే అకాల వర్షాలతో రైతాంగం పంట నష్టపోకుండా టార్పాలిన్ లను సరఫరా చేయాలని , కాటా చిట్టి ప్రకారమే పేమెంట్ చేయాలని , బి కేటగిరి మోసాలను అరికట్టాలని, రవాణా సౌకర్యం మెరుగుపరచాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి గారు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి సర్పంచులు కోమటిరెడ్డి అంజన్ కుమార్ నునుగొండ మానస ప్రవీణ్ ఉప సర్పంచ్ అరె నరేష్ కట్ల వెంకటేష్ సీనియర్ నాయకులు గుంజేటి శివకుమార్ జవ్వాజి రమేష్ కించ శేఖర్ సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి కడార్ల రతన్ కుమార్ కట్ల శ్రీనివాస్ సోమినేని కరుణాకర్ ఇల్లెందుల ఆనంద్ మెరుగు మల్లేశం బైరెడ్డి వంశీ కూరగాయల మల్లేశం పాల శీను తదితరులతోపాటు వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హక్కులపై అవగాహన సదస్సు.

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మీటింగ్ నిర్వహించడం జరిగింది. సభాధ్యక్షులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బెజ్జాల ఆనంద్ మీటింగ్ ను కొనసాగించడం జరిగింది. ముఖ్య అతిథులుగా నేషనల్ అధ్యక్షులు డాక్టర్ సురేష్ కుమార్ మరియు హ్యూమన్ వింగ్ నేషనల్ చైర్మన్ ఫిలోమిన మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సతీష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సాబీర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మరియు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి సాగర్, మంచిర్యాల జిల్లా మహిళా ఉపాధ్యక్షులు మర్రి అపూర్వ, మహిళా సెక్రెటరీ మహమ్మద్ జహీదా , ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యవర్గ సమావేశం 200 మందితో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో నేషనల్ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ.. పలు హక్కుల గురించి అవగాహన సదస్సు గురించి మాట్లాడటం జరిగింది చట్టాల గురించి పోక్స్ చట్టం, మహిళలపై జరుగుతున్న అన్యాయాల గురించి మాట్లాడుతూ సభను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంత గొప్ప మీటింగ్ కి ఆదరించినా అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## కాంగ్రెస్ పార్టీ అంబర్ పేట ఇంచార్జీ రోహిన్ రెడ్డి

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు, కార్యకర్తలు సంఘటితంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అంబర్ పేట ఇంచార్జీ రోహిన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రోహిన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని సూచించారు. రోహిన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి దేవిరెడ్డి విజితారెడ్డి, లక్ష్మణ్, టీపీసీసీ సోషల్ మీడియా అంబర్ పేట నియోజకవర్గం కో ఆర్డినేటర్ రాజ్ కిరణ్ మామిడాల, తదితరులు ఉన్నారు.



# వరుస దేవాలయ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నిందుతుని వద్ద బంగారు పుస్తెలు,వెండి కళ్ళు, నగదు రూ.2,000/-, కార్ జాకి మరియు స్పీకర్లు స్వాధీనం.నిందితునిపై చందుర్తి సర్కిల్ పరిధిలో ఏడు కేసులు నమోదు.వివరాలు వెల్లడించిన చందుర్తి సర్కిల్ సి.ఐ రవీందర్.నిందుతుని వివరాలు.1.మోకినపల్లి బాబు,తండ్రి దేవయ్య, వయస్సు 36సం.,కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామం.రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన మోకినపల్లి బాబు,తండ్రి దేవయ్య, వయస్సు 36 సంవత్సరాలు అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి సులభమార్గంలో డబ్బులు సంపాదించాలనుకొని నిర్ణయించుకొని సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో, కొలనూరు ఎల్లమ్మ దేవాలయంలో, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో, కొండాపూర్ పెద్దమ్మ దేవాలయంలో, భూక్యారెడ్డి తండా జగదాంబ దేవాలయంలో, రామన్నపేట దాసాంజనేయ దేవాలయంలో మరియు రుద్రంగి మండలం మడేలయ్య దేవాలయలలో దొంగతనాలకి పాల్పడి, జల్సాలు చేసి, మిగిలిన దొంగిలించిన సొత్తును వేములవాడలో విక్రయించేందుకు వెళ్తుండగా పల్లిమక్త గ్రామ శివారులో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీస్ వారిని చూసి పరిపోతుండగా మోకినపల్లి బాబు ని అదుపులోకి తీసుకొని సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో దొంగలించిన రెండు స్పీకర్లు, ఒక కార్ జాకీ, బంగారు పుస్తెలు, నగదు రూ.2,000/-, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో దొంగలించిన వెండి కళ్ళు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు లి. నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు విశాల్, జగన్, నాగరాజు లను సి.ఐ అభినందించారు.లి






# భీమేశ్వర స్వామి ఆలయంలో ఆరు రోజుల హుండీ ఆదాయం రూ.83 లక్షలకు పైగా

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని ఈరోజు ఆలయ అధికారులు లెక్కించారు.గత 44 రోజుల కాలంలో భాగంగా ఈరోజు విప్పిన ఆరు రోజుల హుండీల లెక్కింపులో మొత్తం రూ. 83,09,269/- నగదు రూపంలో ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా మిశ్రమ బంగారం 23 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 900 గ్రాములు వచ్చినట్లు తెలిపారు.భక్తులు స్వామివారిపై ఉన్న అపార విశ్వాసంతో పెద్ద ఎత్తున కానుకలు సమర్పిస్తున్నారని ఆలయ అధికారులు పేర్కొన్నారు. వేసవి సెలవులు, ప్రత్యేక పూజలు, శుభదినాల సందర్భంగా ఆలయానికి భక్తుల రద్దీ అధికంగా కొనసాగుతోందని తెలిపారు.ఈ హుండీ లెక్కింపును ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి, కరీంనగర్ ఏసీ కార్యాలయానికి చెందిన రాజమౌళి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



# నూతన మున్సిపల్ కమిషనర్ ను కలిసిన పలువురు బీఆర్ఎస్ నేతలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లోకేష్‌ను బుధవారం పట్టణ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసిన నాయకులు, ఆయనకు శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై వారు కమిషనర్‌తో చర్చించారు. పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా వారు కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. పట్టణాభివృద్ధికి, ప్రజల ఇబ్బందులను తొలగించడానికి మున్సిపల్ యంత్రాంగానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. దీనిపై నూతన కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, పట్టణ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, వాసాల శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

## వేములవాడ రూరల్ బిజెపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం

గత నెల రోజుల నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస మౌలిక వసతుల లేమితో వరి ధాన్యం కొనుగోలులో జరుగుతున్న జాప్యాన్ని కావలసినన్ని గిన్ని బ్యాగులు సమకూర్చి ధాన్యం కాంటాను వేగవంతం చేయాలని కాంటావేసిన ధాన్యాన్ని తరలించే లారీలు అమాలీలు కొరత మరియు ఇటు కొనుగోలు కేంద్రంలో అటు రైస్ మిల్లర్ల వద్ద తరుగు తేమ పేరుతో దోపిడీకి గురవుతున్న రైతును తక్షణమే ఆదుకోవాలని. రైతుకు ఒక్క గింజ ధాన్యం నష్టం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని వారం రోజుల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా కృషి చేయాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తూ వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, ఉపాధ్యక్షులు గుంటి వంశీకృష్ణ, కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు నల్లా వెంకట్ రెడ్డి, పంచేరుపుల మహేష్, సాగర్ల నరేష్,లింగంపల్లి రాజు కల్లెడ్ల నరేష్ సీనియర్ నాయకులు తుం రమేష్ ఆవునూరు తిరుపతి చింతకుంట గౌతమ్ గోపు రమేష్ అడ్డిక సంతోష్ రెడ్డి సండే సారీ శ్రీనివాస్ ఎంద్ర్యాల ప్రవీణ్ ఎంద్ర్యాల నవీన్ మారాజు దిలీప్ నాయకులు పాల్గొన్నారు



# వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

## దేశ వ్యాప్త మెడికల్ షాపులు బంద్ విజయవంతం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో దేశ వ్యాప్తంగా చేపట్టిన మెడికల్ షాపులు బంద్ విజయవంతం అయ్యాయి. మెడికల్ షాపు అసోసియేషన్ ప్రతినిధులు పసుపులేటి ఉపేందర్ మాట్లాడారు....కార్పోరేట్ సంస్థల దోపిడి ధరల విధానం ను స్థిరపడిన ఔషద పంపిణీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మసీ రక్షణ కోసం, ప్రజాఆరోగ్య పరిరక్షణ కోసం ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఫార్మసీ ఆక్రమ కార్యకలపాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పెద్ద కంపెనీల అన్యాయ ధరల విధానం నిలిపివేయాలని కోరారు. చిన్న తరహా, మరియు పెద్ద తరహా కెమిస్ట మనగడుకు కాకుండా ప్రజారోగ్యం పై కూడ తీవ్ర ప్రమాదాల ను కలిగిస్తున్నాయని అన్నారు. పలు డిమాండ్ల 'సాధన కోసం మెడికల్ షాపు యాజమానులు దుకాణాల బంద్ ను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపులు ప్రతినిధులు పి.వెంకటేశ్వరరావు. సురేష్, జగదీష్, ఫరీద్బాబా, ఉదయ్, సాయిబాబా, వి.నారాయణరావు, రాంప్రసాద్, కైలాసపు గోపి తదితరులు పాల్గొన్నారు...




## పదిలో ప్రతిభ చూపిన శరణ్య కు సన్మానం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ చూపిన "విద్యార్థులను ఐ ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలతో సన్మానించారు. నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం గ్రామానికి చెందిన మోత్కురి శరణ్య 565 మార్కులు సాధించింది. హైద్రాబాద్ లో జరిగిన పురస్కారాల కార్యక్రమంలో విద్యార్థిని ని ఘనంగా సన్మానించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్, హైద్రాబాద్ డీఈవో రోహిణి, రాష్ట్ర వైశ్య కార్పోరేషన్ చైర్మన్ సుజాత, ఐ ఫౌండేషన్ చైర్మన్ రవీందర్ లు పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మరిన్ని ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని కుటుంబ సభ్యులతో పాటు, . పలువురు పాల్గొన్నారు.




## వరంగల్ డిస్ట్రిక్ట్ ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో. ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

యాంగ్ స్టార్ ఎన్టీఆర్ మంచి సినిమాలు చేసి ప్రజల అభిమానుల మన్నలాలు పొందాలని జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్ రాష్ట్ర కన్వీనర్ పంజా రాంబాబు పేర్కొన్నారు ఆల్ ఇన్ వన్ ది వరంగల్ డిస్ట్రిక్ట్ ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపున్నారు కాశిబుగ్గలోని మదర్ తెరిసా ఆశ్రమంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ స్టేట్ కన్వీనర్ పంజా రాంబాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కేక్ కటింగ్, మరియు వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ లో రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఎంజీఎం సూపర్డెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి గారి చేతుల మీదుగా రక్త దాతలకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల శివకుమార్ పెద్ద ఎత్తున ఎన్టీఆర్ అభిమానులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తమ అభిమాన హీరో ఎన్టీఆర్ మంచి సినిమాలు చేసి ప్రజల అభిమానుల మన్నలాలు పొందాలని అయన అన్నా.రు







దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు ఉదయం తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీయుతులు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి. నార్ల సుగుణ, బింగి సతీష్, జారతి వెంకటేశ్వర్లు పాలడుగుట ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, తొగరు క్రాంతి, సిరివోలు శ్రీధర్ రావు మూగా శ్రీనివాసరావు, ఈఓ శ్రీమతి రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగ ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషం అధ్వర్యనమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.అనంతరం కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామివారు ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామివారిని ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి, ఈ.ఓ తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామివారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహామండపంలో భక్తులను ఉద్దేశ్శించి తమ అనుగ్రహ భాషణం తెలిపారు. అనంతరం భక్తులకు స్వామివారు ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి.

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు.చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలని,రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని,అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు.
ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చిన్నరావుపేట, నెక్కొండ ఎస్. ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ వున్నారు.



## వరంగల్ మిల్స్ కాలనీలో రూ. 2 లక్షల అక్రమ మద్యం ధ్వంసం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మిల్స్ కాలనీ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 2 లక్షల విలువైన మద్యాన్ని ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు పోలీసులు ధ్వంసం చేశారు.మిల్స్ కాలనీ పోలీసులు సోదాల్లో స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యాన్ని జేసీబీ సహాయంతో నుగ్గు చేసి ధ్వంసం చేశారు. అక్రమ మద్యం రవాణా, నిల్వపై ఉక్కుపాదం మోపుతామని, ఎక్కడైనా ఇలాంటి చర్యలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రమేష్ హెచ్చరించారు.



## కటాక్షపూర్ దేవాలయాల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

కాకతీయ శిల్పకళకు కటాక్షపూర్ ఆలయాలు అద్భుత నిదర్శనం.

పర్యాటక వారోత్సవాలు, యువజన--క్రీడా వారోత్సవాలలో పాల్గొన్న.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ - పర్యాటక వారోత్సవాలు, యువజన--క్రీడా వారోత్సవాలలో భాగంగా హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలోని చారిత్రక త్రికూట ఆలయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కూడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు.అంతక ముందు జెండా ఊపి, హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారు. అనంతరం శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఆలయ పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల చారిత్రక ప్రాముఖ్యత, కాకతీయ శిల్పకళా వైభవం, పురాతన వారసత్వం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు.కటాక్షాపూర్ దేవాలయాలను త్వరలోనే పునరుద్ధరిస్తామని ,దేవాలయ సముదాయంలో చెదరిపోయిన శిల్పాలు, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలు, నిర్లక్ష్యానికి గురైన పురాతన అవశేషాల పరిరక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఆలయాల పునరుద్ధరణ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు, అభివృద్ధి చర్యల కోసం కృషి చేస్తానని అన్నారు.కటాక్షాపూర్ దేవాలయాలు కాకతీయ యుగ శిల్పకళకు అద్భుత నిదర్శనాలుగా నిలిచాయని తెలిపారు.



## ఎన్ టి పి సి వారి ఇంటింటా సర్వే.

కమాన్ పూర్ నీలగిరి వార్త మే 20.

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో జూలపల్లి సర్పంచ్ పోలసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి సంస్థ వారు ఇంటింటా సర్వే నిర్వహించారు. ఎన్ టి పి సిరామగుండం సి ఎస్ ఆర్ సి డి బృందం ఉదయ భాస్కర్ అర్చన దీపక్ శశి ఆదర్శన్ బృందం వారు ఎన్టిపిసి ప్రభావిత ప్రాంతం కాబట్టి గతంలో ఏమైనా ఎన్టిపిసి వారు చేసిన పనులు ఉన్నాయా ఇంకా చేయబోయే పనుల గురించిగ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే మౌలిక వసతుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ వార్డు సభ్యులు ఇరుగు రాల రమేష్ ఇరుగురాళ్ల రాజు బొల్లంపల్లి సంతోష్ కుమార్ బండి శంకర్ సంతోష్ కుమార్ సోప్పరి యుద్ధ మారి పద్మ సాగర్ల సౌజన్య పంచాయతీ కార్యదర్శి గుమ్మడి సదయ్య కారోబార్ భూమయ్య ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పంటమార్పిడితోనే అధిక దిగుబడులు.

# రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన





సర్పంచ్ దోసడ మల్లేశం ఆధ్వర్యంలో గంగ్యాడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం.

రైతులకు సూచనలు, సలహాలు చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు వాణిశ్రీ,పద్మజ

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

పంటమార్పిడితోనే అధిక దిగుబడులు పొందవచ్చని.. రైతులు ఒకే రకం పంటలు కాకుండా పంటమార్పిడి చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు వాణిశ్రీ,పద్మజ అన్నారు.ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గంగ్యాడ గ్రామ సర్పంచ్ మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గంగ్యాడ గ్రామంలో రైతులకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసారం పెంపొందించేందుకు వ్యవసాయశాఖ ద్వారా రాయితీపై జీలుగ, జనుము విత్తనాలు అందిస్తున్నామని చెప్పారు. రైతులు వాటిని సాగుచేసి పూత దశలో భూమిలో కలియదున్ని భూ సారం పెంచుకోవాలని సూచించారు.తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చులను తగ్గించండి నేల ఆరోగ్యాన్ని కాపాడండి. అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి ప్రకృతిని రక్షించండి. పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి.మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలనే సాగు చేయండి అధిక ఆదాయాన్ని పొందండి సాగునీటినీ ఆదాయాన్ని భావితరాలకు అందించండి సేంద్రీయ పద్ధతులను పాటించండి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించండి అని రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హరీశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జ్యోతి, పశు వైద్యాధికారి శ్రీ ప్రియ,ఏఈఓ రమాదేవి, వార్డు మెంబర్లు, యాదయ్య, అనంతమ్మ, కల్పన, రాజు, శ్రీధర్, ప్రత్యూష, పద్మ, రేణుకవతి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.

## స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సంగెం మండలం గవిచర్ల గ్రామానికి బిఆర్ఎస్ 11వ వార్డు మెంబర్ గూడ రమ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గూడ రాజు, గూడ సుదర్శన్, రవి,రజిత పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.



# ముబారక్పూర్ గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

## గ్రామ సర్పంచ్ జామ. జేయయ్య

## గ్రామ ఉపసర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

ముబారక్ గ్రామ అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేస్తున్నామని గ్రామంలో ఎక్కడ కూడా ఎలాంటి అశుభ్రత లేకుండా ప్రతిరోజు మున్సిపల్ కార్మికులతో గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచడమే దేయంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులు పెండింగ్ ఉండడంతో ఆ పనులను వెంటనే సరి చేసుకోవడానికి పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో వచ్చిన కొన్ని పత్రికల్లో వార్తలకు వాస్తవాలు కావని రైల్వే ట్రాక్ ఉండడం వల్ల ప్రయాణికులు కూడా వివిధ పదార్థాలు పడేసే విధంగా ఉన్నచోట ఫోటోలు తీసి వార్త పెట్టడం సరైనది కాదని తెలియజేశారు.వాస్తవాలు తెలుసుకొని రాస్తే మేము కూడా సహకరిస్తామని గ్రామ సర్పంచ్ జామ జేయయ్య ఉపసర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు తెలియజేశారు. గ్రామంలో ఇప్పటికే సిసి రోడ్లు కానీ వీధిలైట్లు కానీ అదేవిధంగా మోరీలు కానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుభ్రం చేయడం జరుగుతుందని గ్రామంలో ప్రతిరోజు గ్రామపంచాయతీ చెత్త ట్రాక్టర్ తిరగడం జరుగుతుందని గ్రామంలో ఎక్కడ కూడా చెత్త లేకుండా చూస్తున్నమని రైల్వే ట్రాక్ ఉండడం వలన పక్కలో ఉన్న చెత్తను త్వరగా తీసి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వ అధికారులు వచ్చి చూశారని త్వరలోనే డంపింగ్ యార్డ్ లు కూడా ప్రారంభిస్తామని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ తెలియజేశారు. వీరితో పాటు గ్రామ వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# గ్రామాల్లో అలజడులు సృష్టించడం అవివేకం

## - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య

పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త ...

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరిగిన బోనాల జాతర వివాదంపై బహుజన సమాజ్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బు ధవారం జిల్లా పార్టీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల రాజనర్స య్య, పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్ మాట్లాడు తూ పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే క్రమంలో, బహుజన వర్గాల వారు బోనాలు తీయడాన్ని కొందరు అడ్డుకోవడం సరైనది కాదన్నారు. గతంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలన్నీ ఒకే వర్గంగా కలిసికట్టుగా పండుగలు, ఉత్సవాలు జరుపుకునేవారని వారు గుర్తు చేశారు. కానీ నేడు కంప్యూటర్ యుగంలో కూడా మనుషుల్లో కుల,మత బేధాలు రావడానికి అగ్రవర్ణ ధోరణులు,పెట్టుబడిదారీ రాజకీయ వ్యవస్థలు, మనువాద పార్టీలే కారణమని మండిపడ్డారు. సమాజంలో ఇలాంటి వ్యత్యాసాలను పెంచి పోషిస్తూ,విచక్షణ కోల్పోయి అలజడులు సృష్టించడం కొందరి అవివేకానికి నిదర్శనమని వారు స్పష్టం చేశారు. ఇ ప్పటికైనా పట్టణాల్లో, గ్రామాల్లో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజన బిడ్డలంతా ఒకే వర్గంగా కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని, అలాగే అంతా ఒక్కటై రాజ్యాధికారం సాధించుకో వాలని పిలుపునిచ్చారు. భ విష్యత్తులో ఇలాంటి వివక్షా పూరిత సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,కార్యవర్గ సభ్యులు బొంకురి రమేష్,రామగుండం ఇంచార్జ్ జింక ఉదయ్, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, పట్టణ అధ్యక్షురా లు రామిల్ల శారద తదితరులు పాల్గొన్నారు.




# త్రాగునీటి సమస్య లేకుండా చేస్తా.

కమాన్ పూర్ నీలగిరి వార్త .. మే 20.

కల్వచర్ల గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామం కృష్ణానగర్ లోని వాటర్ ట్యాంక్ ని మిషన్ భగీరథ డి ఈ రాజ్ కుమార్ మరియు సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి సందర్శించడం జరిగింది. వాటర్ ట్యాంక్ చుట్టూ లీకేజీ లు పరిశీలించి పూర్తి స్థాయి మరమ్మతులు చేపిస్తామని సర్పంచ్ కి చెప్పడం జరిగింది. త్రాగునీటి సమస్య ఉన్నచో తమకు వెంటనే తెలియజేయాలని ఆమె సూచించారు.



# అభివృద్ధి-ఆదాయ వృద్ధికి ల్యాండ్ పూలింగ్ దోహదం.

## ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి దిశగా ల్యాండ్ పూలింగ్ కార్యక్రమం.

## ఆత్మకూర్‌లో లేఅవుట్ ల్యాండ్ పూలింగ్ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లేఅవుట్ ల్యాండ్ పూలింగ్ ను కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి ,జిల్లా కలెక్టర్,వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు చేపడుతున్న ల్యాండ్ పూలింగ్, లేఅవుట్ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి, పనులను మరింత సమర్థవంతంగా చేపట్టాలని పలు సూచనలు చేశారు.సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా లేఅవుట్, రహదారులు, ప్లాటింగ్ పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని అన్నారు.ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా ప్రజలు తమ భూములను అభివృద్ధి కోసం అందించడం వల్ల వారి భూముల విలువ పెరగడంతో పాటు ఆదాయం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే అభివృద్ధి చెందిన లేఅవుట్ ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



# ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.. జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ ఆదేశాలు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..

పటాన్‌చెరు సర్కిల్‌లోని ముత్తంగి వార్డును జోనల్ కమిషనర్ ఈరోజు సందర్శించారు. సందర్శనలో భాగంగా కంధనూర్, ఘన్పూర్, వెల్మల గ్రామాల్లో పారిశుధ్య పనులను, బోర్‌వెల్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పారిశుధ్య కార్యకలాపాలను సమీక్షించిన జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్, గ్రామాల్లో చెత్త సేకరణ, మురుగు కాలువల శుభ్రత, తాగునీటి సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బోర్‌వెల్‌లు పనిచేయకపోవడం, నీటి ఎద్దడి వంటి సమస్యలపై స్థానికుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. బోర్‌వెల్ మరమ్మతులు, కొత్త బోర్‌వెల్‌ల ఏర్పాటు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పౌర సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. జోనల్ కమిషనర్ వెంట సర్కిల్ స్థాయి ఉప కమిషనర్ మరియు సర్కిల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ చేతుల మీదుగా మీడియా అక్రిడిటేషన్ కార్డులు అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు 2026--2028 సంవత్సరానికి సంబంధించి మంజూరైన తొలి విడత మీడియా అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జర్నలిస్టు మిత్రులకు కార్డులను అందించి నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారిణి, కన్వీనర్ బి.తిరుమల, మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు రజనీకాంత్, ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్, సయ్యద్ కౌసర్ అలీ, పాత్రికేయ మిత్రులు హరీష్, శ్రీనివాస్, కలెక్టర్ ని శాలువాతో సన్మానించారు.





# జర్నలిస్టుల సమస్యలపై జాప్యం తగదు

## టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి ( సతీష్)**

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఈనెల 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ళలో దాదాపు ముప్పై సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని, కానీ ఇంతవరకు ఏ ఒక్క మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరపలేదని అన్నారు. కనీసం రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా జర్నలిస్టు ప్రధాన సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళయినా.. ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసిన గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకలా సాగుతుందని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లబించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని.. చిన్న, మధ్య తరహాపత్రికలను అణిచివేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నదని మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త మీడియా పాలసీ చేస్తామని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిస్తామని, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకం కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏదీ అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రాష్ట్ర రాజధానిలో ఎటువంటి వివక్ష, వివాదం లేకుండా, సాంకేతికపరమైన సమస్యలు ఎదురుకాకుండా అర్హులైన జర్నలిస్టులందరికి త్వరితగతిన ఇళ్ళస్థలాలు కేటాయించాలని ఆయన కోరారు.



# రాష్ట్ర సమాచార కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన లెగ్గేల రాజు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాస్ రావు ని వారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి లెగ్గేల రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పలు అంశాలు కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ కార్యాలయలో సమాచార హక్కు చట్టం -2005 బోర్డులు పెట్టడం లేదు అని బోర్డులు ఉన్న చోట అధికారుల వివరాలు లేవు అని సమాచార హక్కు చట్టం -2005 కింద దరఖాస్తు చేస్తే 30 రోజులలో ఇవ్వాల్సిన సమాచారం ఇవ్వడం లేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, దరఖాస్తుదారుని పట్ల సరైన సమయానికి సరైన సమాచారం ఇవ్వడం లేదు అని తప్పుడు సమాచారం ఇస్తూ ఆర్టీఐ చట్టాన్ని కాలరాస్తున్నారు. రికార్డ్స్ లేవు రిజిస్టర్స్ లేవు అని ఆర్టీఐ కింద దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారుని వివరాలు గోప్యంగా ఉంచాలి, కానీ వారి వివరాలు అధికారులు అందరికీ తెలుసే విధంగా చేస్తున్నారు అని చాలా మంది దరఖాస్తు దారులు రాష్ట్ర కమిషన్ వరకు రాలేక పోతున్నారు. ఆర్టీఐ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కాలరాసే విధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారికంగా ప్రతి మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే విధంగా కమిషన్ ఈ విషయం పైన దృష్టి పెట్టాలని సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెగ్గేల రాజు కోరడం జరిగింది.



# కపిల్ విద్యా వారధి (సంక్షేమ ట్రస్ట్) ఆధ్వర్యంలో విద్యార్థులకు అర్హత పరీక్ష

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

పదవ తరగతి పూర్తి చేసుకుని ఆర్థిక ఇబ్బందుల వల్ల పై చదువులకు దూరమవుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకునేందుకు కపిల్ విద్యా వారధి ( సంక్షేమ ట్రస్ట్) ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్లోనిశ్రీ సరస్వతి శిశు మందిర్ లో పదో తరగతిలో 520 కి పైన మార్కులు సాధించిన విద్యార్థులకు అర్హత పరీక్షను నిర్వహించారు. ఇట్టి అర్హత పరీక్షలకు గాను 19 జిల్లాల నుండి 917 మంది అప్లై చేసుకోగా వీరిలో 596 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.. ఈ సందర్భంగా కపిల్ విద్యా వారధి నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు 'కపిల్ విద్యా వారధి' ఆసరా , అండగా నిలవడానికి అర్హత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు . అర్హత పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థుల పై చదువుల కోసం , జీవితంలో నిలదుక్కుకునే వరకు కపిల్ విద్యా వారధి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.






# వేములవాడ పట్టణంలో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


పట్టణ పరిధిలోని కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు నిర్వహణ. మత్తు పదార్థాల విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు తప్పవు.
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.











# తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

## ఆదిత్య హాస్పిటల్ కామారెడ్డి వారి సహకారంతో

## ఆదివారం,ఉదయం 09 గంటల నుండి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆదిత్య హాస్పిటలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి, ఆదిత్య హాస్పిటల్ కి వైద్యులు డాక్టర్ అజయ్ పేరాల లు విడుదల చేయడం జరిగింది. యువత ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆదిత్య హాస్పిటల్ వారి సహకారంతో తలసేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,దానికి సహకరిస్తున్న వైద్యశాల నిర్వాహకులు చిలువేరి మారుతి, డాక్టర్ అజయ్ పేరాల కు ఐవిఎఫ్, కామారెడ్డి రక్త దాతల సమూహం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదానంలో పాల్గొని రక్తదానం చేసే మొదటి వందమంది రక్తదాతలకు హెల్మెట్లను,ప్రశంస పత్రాలను,కీ చైన్ లను అందజేయడం జరుగుతుందని మరిన్ని వివరాలకు 9492874006,9885707042 కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్,ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్, సలహాదారులు మందుల రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.



# జంగంపల్లి గ్రామంలోని శాకాంబరి రైస్ మిల్ ని సందర్శించి కార్యకలాపాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జంగంపల్లి గ్రామంలోని శాకంబరి రైస్ మిల్లును సందర్శించి, ధాన్యం కొనుగోలు ,అన్‌లోడింగ్ కార్యకలాపాలను సమీక్షించారు. పరిశీలన సందర్భంగా పీపీసీల వద్ద పెండెన్సీ తగ్గించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత పీక్ ప్రొక్యూర్‌మెంట్ సీజన్ , వర్షాల అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి వాహనాల క్లియరెన్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్ నుండి సుమారు 85 శాతం బాయిల్డ్ రైస్ అలొకేషన్ ముందుగానే అందినందుకు మిల్లర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడం మరియు వాహనాల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ చ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, , జిల్లా సివిల్ సప్లైస్ అధికారి, డీఎం సివిల్ సప్లైస్, తహసీల్దార్ డీటీసీఎస్ తదితరులు పాల్గొన్నారు.

